క్లుప్తంగా

నవనీత సేవలో శ్రీనివాసుడు


నవనీత సేవలో టీటీడీ ఆవరణలో కొలువైన స్వామివారు


అరుంధతీనగర్‌లో నవనీత అలంకరణలో దర్శనమిస్తున్న వైభవ వేంకటేశ్వరస్వామి

విజయనగరం టౌన్: నవనీత సేవలో శ్రీనివాసుడు శనివారం భక్తులకు దర్శనమిచ్చాడు. స్థానిక టీటీడీ కల్యాణ మంటపం ఆవరణలో కొలువైన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుడు పీవీ నరసింహాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వెన్న, వివిధ రకాల పుష్పాలు, తులసీదళాలతో అలంకరించారు. అదేవిధంగా అరుంధతీనగర్‌లో కొలువైన వైభవ వేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకుడు రాజేష్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నవనీత సేవ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి, తరించారు.

మార్మోగిన గోవింద నామస్మరణ


నగర సంకీర్తన చేస్తున్న గోవింద భక్తులు

విజయనగరం టౌన్: వికాస తరంగిణి ఆధ్యాత్మిక సేవా సంస్థ దాసన్నపేట శాఖ ఆధ్వర్యంలో యువ వికాస్ సభ్యుల నేతృత్వంలో శనివారం ఉదయం గోవింద మాలధారణ చేసిన భక్తులు నగర సంకీర్తన చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నగర సంకీర్తన నిర్వహించి, భక్తిభావాన్ని పెంపొందించారు. కార్యక్రమంలో గువ్వల రవికుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అభినందనలు


రమాదేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

నెల్లిమర్ల రూరల్: ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన కొండవెలగాడ ఉన్నత పాఠశాల విద్యార్థి వల్లూరు రమాదేవిను పాఠశాల సిబ్బంది శనివారం అభినందించారు. వచ్చే నెలలో పాట్నాలో జరగనున్న జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో వెండి పతకం సాధించిన దేవీశ్రీని అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

విజయనగరం పూల్‌బాగ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మున్సిపల్‌కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుబ్బారాయుడు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్, రంగరాజు, కె. స్రవంతి, బి. గౌరినాయుడు, జి. కామేష్, టి. శ్రీను, కె. శ్రీను, డి. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విజయనగరం క్రైమ్: మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వన్‌టౌన్ పరిధిలో బొగ్గులదిబ్బ, ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ సమీపంలో, గురజాడ రోడ్డు, తదితర ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులను శనివారం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 68 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా టూటౌన్ పరిధి కమ్మవీధిలో అమ్మకాలు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ ఎస్సై షేక్ శంకర్ తెలిపారు. రూరల్ పరిధిలో ద్వారపూడి – గుంకలాం గ్రామాల మధ్య అమ్మకాలు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 44 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ టీవీ తిరుపతిరావు తెలిపారు.

ప్రగతి బాట..

- అంబటిసత్రం జంక్షన్ – కొత్తపేట రోడ్డు విస్తరణకు కదలిక
- ఎమ్మెల్యే కోలగట్ల చొరవతో రూ.3.15 కోట్ల నిధులు మంజూరు
- 2018లో టీడీపీ హయాంలో పనులు ప్రారంభించి చేతులెత్తేసిన వైనం
- తాజాగా వైఎస్సార్‌సీపీ హయాంలో విస్తరణ పనుల పూర్తికి చర్యలు
- 60 అడుగుల వెడల్పుతో 500 మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణం
- విస్తరణ పనులు పూర్తయితే తీరనున్న ట్రాఫిక్ సమస్య


విస్తరణ పనులు చేపట్టాల్సిన అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంక్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు ఇదే

విజయనగరం: గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించి చేయలేక చెతులెత్తేసిన అభివృద్ధి పనులు పూర్తి చేసే దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నగర అభివృద్దే ధ్యేయంగా విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నగరంలోని వివిధ మార్గాలలో రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రగతి బాటలు వేసింది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే 1.2 కిలోమీటర్ల పొడవు గల బాలాజీ జంక్షన్ నుంచి మయూరి జంక్షన్‌కు వెళ్లే ట్యాంక్‌బండ్ రోడ్‌ను 100 నుంచి 120 అడుగుల వెడల్పుతో ఆరు లేన్లగా విస్తరించి వినియోగంలోకి తీసుకువచ్చిన విషయం విదితమే. తాజాగా నగరం నడిబొడ్డులో గల అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంక్‌కు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి.

500 మీటర్ల పొడవున..

అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంక్ వరకు 60 మీటర్ల వెడల్పుతో 500 మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తంగా రూ.4 కోట్లతో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో పనులు చేపట్టాల్సి ఉండగా... గత టీడీపీ హయాంలో రూ.85 లక్షల మేర ఖర్చు చేసి చేతులెత్తేశారు. తాజాగా మిగిలిన రూ.3.15 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఆ మార్గంలో నష్టపోయిన భవన యజమానులకు నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యాయి. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి.

ఎమ్మెల్యే కోలగట్ల చొరవతో...

కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా గడిచిన నాలుగున్నరేళ్లలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి నగర సుందరీకరణ, రోడ్ల విస్తరణతో పాటు క్షేత్ర స్థాయి పర్యటనల్లో గుర్తించిన ప్రజా సమస్యలను పరిష్కరించటంలో భాగంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. తాజాగా 2018 సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రారంభించి వదిలేసిన అంబటిసత్రం – కొత్తపేట నీళ్లట్యాంక్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో పనులు చేపట్టాల్సి ఉండగా... గతంలో వచ్చిన నిధులు వినియోగించకపోవడంతో వెనక్కి మళ్లిపోయాయి. దీంతో ఆ మార్గం గుండా రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోలగట్ల ప్రభుత్వ పెద్దలకు సమస్య వివరించి వెనక్కి మళ్లిన నిధులను తిరిగి మంజూరు చేయించారు. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే టెండర్లు పిలవగా... ఈ నెల 18న ఖరారు చేసి పనులు చేపట్టనున్నారు.

ఈ నెల 18న టెండర్లు..



నగరంలోని మరో రహదారి విస్తరణ పనులకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి చొరవతో అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంక్‌కు వెళ్లే మార్గంలో విస్తరణ పనులకు అవసరమయ్యే రూ.3.15 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నెల 18న టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభిస్తాం. – టి.శ్రీనివాసరావు, డీఈఈ, ఆర్‌అండ్‌బీ, విజయనగరం

ప్రజలు మెచ్చిన పాలన జగనన్నతోనే సాధ్యం

- నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి
- 25వ డివిజన్‌లో 'గడప గడపకు మన ప్రభుత్వం'


లబ్ధిదారులకు బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: అన్ని వర్గాల ప్రజలు మెచ్చే పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, అటువంటి మంచి నాయకత్వానికి మరోసారి ప్రజలంతా మద్దతివ్వాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. శనివారం సాయంత్రం నగరంలోని 25వ డివిజన్ పరిధి రైల్వేస్టేషన్ రోడ్డు, సున్నంబట్టి వీధి ప్రాంతాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ హయాంలో మంజూరైన సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు యడ్ల రాజేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం చేస్తోన్న మేలును వివరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతోందని చెప్పారు. ఏ ప్రాంతానికి వెళ్లినా పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని మరోసారి గెలిపించుకుని సంక్షేమ పాలన కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, తదితరులు పాల్గొన్నారు.

వేరే కార్మికులను తీసుకురావడం దుర్మార్గం

- సీఐటీయూ ప్రతినిధులు


పోటీ కార్మికులు, అధికారులను అడ్డుకుంటున్న యూనియన్ నాయకులు,కార్మికులు

నెల్లిమర్ల: నగర పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్న నేపథ్యంలో అధికారులు వేరే కార్మికులను తీసుకురావడం దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు యూఎస్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ అన్నారు. అధికారులు 15 మంది కార్మికులను తీసుకురాగా శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద వారిని అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రతినిధులు మాట్లాడుతూ, సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రక్రియను ఆపాలన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వడంతో పాటు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేవారు. అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బూర్లి రమణ, హరిబాబు, శ్రీను, గౌరీ, లక్ష్మి, రాము, సరస్వతి, బాబురావు పాల్గొన్నారు.

అప్పారావు సేవలు మరువలేనివి


సంస్మరణ సభలో మాట్లాడుతున్న నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి

విజయనగరం: విధి నిర్వహణలో దివంగత వేమలి అప్పారావు నాయుడు అందించిన సేవలు మరువలేనవని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి అన్నారు. వేమలి అప్పారావు నాయుడు ఈ మధ్య గుండెపోటుతో మరణించారు. దీంతో ఆయన సంస్మరణ సభను కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించారు. అప్పారావు నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి మాట్లాడుతూ, సచివాలయ కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మంచి పేరును సంపాదించుకున్నారని చెప్పారు. చిన్న వయసులోనే అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, సలీం రాజు, అంజిబాబు పాల్గొన్నారు.

సందడిగా పింఛన్ల పంపిణీ


మొదవలసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కనకల రామారావు, తదితరులు

డెంకాడ: గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందడిగా సాగుతోంది. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ నెల నుంచి వైఎస్సార్ పింఛన్‌దారులకు నెలకు మూడు వేల రూపాయలు అందిస్తోంది. మండలంలోని మోదవలసలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజ విభాగం అధికార ప్రతినిధి కనకల రామారావు, ఇతర నేతలు పింఛన్ల డబ్బులను లబ్ధి దారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బోని అప్పలనాయుడు, కిట్టు, తదితరులు పాల్గొన్నారు. జొన్నాడ గ్రామంలో సర్పంచ్ కోరాడ రమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ కోటినాయుడు, త్రిపురగిరి మురళి, తదితరులు లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని అందించారు. పినతాడివాడలో సర్పంచ్ లెంక లక్ష్మణ రావు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అచ్చుంనాయుడు, తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు.

కేంద్ర మంత్రికి ధన్యవాదాలు


కేంద్ర మంత్రి రూపాలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెడ్డి పావని

పూసపాటిరేగ: విజయనగరం జిల్లా మత్స్యకారులకు ఎంతో మేలు చేసేలా చింతపల్లి తీరంలో శాశ్వత ఫిషింగ్ జెట్టీని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని ధన్యవాదాలు తెలిపారు. సాగర్ పరిక్రమ్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి సందర్శనకు శనివారం జిల్లాకు వచ్చిన మంత్రిని ప్రత్యేకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎన్నికల హామీలు అమలు చేసిన ఘనత జగనన్నదే..

- నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి


పింఛన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: ఎన్నికల హామీలను శతశాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని 29వ డివిజన్ పరిధిలో గల 32వ సచివాలయంలో వృద్ధులు, వితంతువులకు ప్రభుత్వం పెంచిన రూ.3 వేల పింఛన్ మొత్తాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అవ్వా తాతలకు ఇచ్చిన మాట ప్రకారం జగనన్న పింఛన్ మొత్తాన్ని పెంచారని చెప్పారు. గతంలో పింఛన్ పొందాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వచ్చేదని, ఒక ఫించన్ లబ్ధిదారుడు చనిపోతే వారి స్థానంలో మరొకరికి ఇచ్చేవారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవులందరూ ఏకతాటిపై నిలవాలి

- వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు


జిల్లా నూతన కమిటీతో మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలాడ ఆనందరావు, ఆశాజాన్, తదితరులు

విజయనగరం టౌన్: క్రైస్తవులందరూ ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలాడ ఆనందరావు అన్నారు. శనివారం స్థానిక ఎస్‌ఎమ్‌బీ చర్చి ఆవరణలో క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ విజయంతో గెలిపించేందుకు క్రైస్తవులందరూ సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని నియమించారు. ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ జిల్లా అధ్యక్షురాలు ఆశాజాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీ మెంబర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధనే ధ్యేయం


పీవీఆర్‌ను సత్కరిస్తున్న తెలగా సంఘ నాయకులు

విజయనగరం టౌన్: బీసీ రిజర్వేషన్ ధ్యేయంగా తెలగా సంఘ నాయకుడు పల్లంట్ల వెంకట రామారావు (పీవీఆర్) నేతృత్వంలో త్వరలో చేపట్టబోయే ఉత్తరాంధ్ర తెలగా పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు పెద్ద సంఖ్యలో సంఘ నాయకులు, అభిమానులు తరలివచ్చారు. శనివారం రాత్రి స్థానిక గురజాడ గ్రంథాలయంలో సంఘ సీనియర్ నాయకుడు పెద్ది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ, తెలగా కులస్తులకు బీసీ రిజర్వేషన్ సాధించేందుకు త్వరలో పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రావాడ అప్పారావు, గంటా అప్పలరాజు, మాగంటి రవికుమార్, ముంగం శ్రీనివాసరావు, అంట్యాకుల శంకరరావు, సుమారు 300 మంది తెలగా కులస్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేలా మార్కెట్ కమిటీ సేవలు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కోలగట్ల, బడ్డుకొండ


ఏఎంసీ చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న చిక్కాల అరుణకుమారి


సభకు హాజరైన ప్రజలు

పూసపాటిరేగ: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధిపథంలో పయనింపజేయాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్‌గా నియమితులైన చిక్కాల అరుణకుమారి, డైరెక్టర్లు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి చిన్నమ్మలు చైర్‌పర్సన్, డైరెక్టర్లతో ప్రమాణం చేయించారు. ముందుగా నెల్లిమర్ల నుంచి వందలాది మోటార్ సైకిళ్లు, కార్లతో ర్యాలీగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నెల్లిమర్ల నియోజకవర్గం రైతులకు ఏఎంసీ ద్వారా పూర్తిస్థాయిలో సేవలందించాలన్నారు. సామాన్య కార్యకర్తలకు సైతం గుర్తింపు ఇచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీయేనన్నారు. నియోజకవర్గంలో రూ. 4,750 కోట్లతో భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం పరిపాలనా రాజధాని అవుతుందని, దీంతో ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక ఎంపీ స్థానం గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, అవినీతిరహిత పాలన అందిస్తున్న జగనన్నను 2024లో మరోసారి గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కరోనా సమయంలో విజయనగరం జిల్లాలో వైఎస్సార్‌సీపీ చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేసిన పాలనతో రాష్ట్రంలో స్వర్ణయుగం వచ్చిందన్నారు. ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం చేసిన మేలుతోనే ప్రజలతో ధైర్యంగా మాట్లాడగలుగుతున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు అందవరపు సూరిబాబు, జిల్లా నాయకులు కందుల రఘుబాబు, ఇచ్ఛాపురం పరిశీలకుడు కేవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, పూసపాటిరేగ, నెల్లిమర్ల, డెంకాడ ఎంపీపీలు మహంతి కల్యాణి, అంబళ్ల సుధారాణి, బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యులు గదల సన్యాసినాయుడు, బి.లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, చనుమల్ల వెంకటరమణ, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, సముద్రపు రామారావు, పుప్పాల లక్ష్మీనారాయణ, పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, దాడిశెట్టి త్రినాథరావు, ఎన్. సత్యనారాయణరాజు, రేగాన శ్రీనివాసరావు, టొంపల సీతారాం, గాబు సూరప్పన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు సిద్ధం కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

- ఎంపీపీ మామిడి అప్పలనాయుడు

విజయనగరం రూరల్: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆడుదాం ... ఆంధ్రా క్రీడాపోటీలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఈనెల 8న జొన్నవలసలో ఖోఖో పోటీలు, 9న విజయనగరం పట్టణంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 12 వరకు మండలంలోని కొండకరకాం గ్రామంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొనాలని కోరారు. పోటీలు విజయవంతానికి అధికారులు కృషి చేయాలన్నారు.